

స్పెల్ -3 టీచ్ టూల్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కొత్త బోయినపల్లిలోని ఎస్‌జెఎస్‌ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్పెల్- 3 టీచ్ టూల్ శిక్షణ సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఆర్‌జెడి రాఘవ రెడ్డి హాజరయ్యారు. ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు విధి నిర్వహణలో తరగతి గదిలో ఎలా వ్యవహరించాలి, ఎలా బోధించాలనే అంశంపై తెలియజేశారు. శిక్షణ తొమ్మిది రోజులపాటు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆర్‌జెడిని సన్మానించారు. శిక్షణలో ప్రధానోపా ధ్యాయులు భారతి, రాజంపేట, పుల్లంపేట మండల విద్యాశాఖాధికారులు రఘునాధ రాజు, చక్రధర్ రాజుతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆర్‌జెడి రాఘువరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కొత్త నేర చట్టాల అమలును ఆపాలి

- భారత న్యాయవాదుల సంఘం

ప్రజాశక్తి - రాయచోటి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాలు ప్రజల హక్కులను హరించే విధంగా ఉన్నాయని వాటి అమలు తక్షణం ఆపివేయాలని భారత న్యాయవాదుల సంఘం వైఎస్ఆర్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ , రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. రెడ్డయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాలను జూలై 1 నుండి అమలు చేస్తున్న సందర్భంగా వారు పట్టణంలో అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన చట్టాలు ఏవైనప్పటికీ అప్పటివరకు ఉన్న చట్టాల కంటే మెరుగ్గా ఉండాలే తప్ప, ప్రస్తుతం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలు ప్రజల జీవించే హక్కును కాలరాసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చట్టాలను అమలు తక్షణం ఆపేయాలని వారు డిమాండ్ చేశారు. 95 శాతం వరకు పాత సెక్షన్లను నంబర్లు మార్చడం ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌లకు దేశ ప్రజలందరికీ సంబంధం లేని భాషలో పేర్లు పెట్టి గందర గోళపరిచే విధంగా ఉన్నాయని చెప్పారు. వీటిని అర్థం చేసుకోవడానికి మరో 20 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని అన్నారు. నిపుణులతో కానీ పార్లమెంటులో కానీ సరైన పద్ధతిలో చర్చించ కుండానే చట్టాలను తయారు చేశారని వారన్నారు. ఇళ్ల స్థలాల కోసం మిగులు భూముల పంపకాల కోసం పోరాటం చేసేవారు, ప్రజల సమస్యలపై పోరాటమే నేరంగా పరిగణించబడుతుందని చెప్పారు. పోరాడే ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి యువజన తదితర సంఘాలు అందులో పనిచేసే కార్యకర్తలు నాయకులు నేరస్థులవుతారని వారికి బేడీలు వేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరుస్తారని ఈ చట్టం చెబుతోందని వారన్నారు. పోలీసు అధికారి ఇచ్చే ఆదేశాలను వినకపోతే 24 గంటలు నిర్బంధించవచ్చునని, అనుమానం మీద పోలీసులు 24 గంటల పాటు పౌరులను నిర్బంధించవచ్చునని ఈ చట్టం చెబుతోందని ఇది ప్రస్తుతం ఉన్న చట్టాలకు విరుద్ధమని పేర్కొన్నారు. 33 రకాల నేరాలకు కొత్తగా తీసుకొచ్చిన నేర చట్టంలో జైలు శిక్షలను పెంచారని తెలిపారు. నేరాన్ని బట్టి శిక్షను ఖరారు చేసే న్యాయవ్యవస్థ విచక్షణ అధికారాన్ని కొత్త నేర చట్టం తొలగించిందని దీన్నిబట్టి న్యాయవ్యవస్థపై అధిపత్యాన్ని చలాయించడం కోసమేనని ఈ చట్టాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంలో దేశద్రోహం కింద నమోదు చేసే సెక్షన్ 120-ఎ రాజ్యాంగ విరుద్ధమని ఈ సెక్షన్ పై సుప్రీంకోర్టు స్టే విధించినప్పటికీ నూతన నేర చట్టంలో సెక్షన్ 150గా ముందుకు తీసుకొచ్చి దీనికి మరింత పదును పెట్టి ప్రజల హక్కుల హరించే విధంగా చేశారని విమర్శించారు. సత్వర న్యాయం కోసం కొత్త నేర చట్టాలను రూపొందించామని కేంద్రం చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలో ఇప్పటివరకు ఐదు కోట్ల వరకు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ కేసులు పరిష్కారం చేయాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పటికంటే పది రెట్లు పెంచి మండల స్థాయి వరకు న్యాయస్థానాలు విస్తరించాలని, అప్పుడే సత్వర న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి చట్టాలతో మనం నాగరిక సమాజాన్ని కోరుకుంటున్నామా, ఆటవిక సమాజాన్ని కోరుకుంటున్నామా అనే అనుమానం కలుగుతోందని అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త నేర చట్టంలో ఇంకా చాలానే హక్కులను హరించే విధంగా ఉన్నాయని వీటిని అమలు చేయడం తక్షణం ఆపకపోతే రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు కూడా దేశవ్యాప్త ఆందోళన ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డి. నాగముని, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు, ఆనంద్ కుమార్, ధనుంజ య్ కుమార్, క ృష?య్య, హెూమయోన్ బాషా, ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు, అక్బర్ అలీ, పామయ్య పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అభ్యర్థుల తుది వ్యయ రిజిస్టర్లను సమర్పించాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్ కుమార్

ప్రజాశక్తి - రాయచోటి

సార్వత్రిక ఎన్నికలు - 2024లో అన్నమయ్య జిల్లాలో పోటీ చేసిన అభ్యర్థులందరూ వారి తుది వ్యయ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో సమర్పించాలని భారత ఎన్నికల సంఘం అన్నమయ్య జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్ కుమార్ (ఐఆర్ఎస్), ఎస్ జి.మూన్, (ఐఆర్ఎస్), వైభవ్ శుక్ల (ఐఎఎస్) పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కానారేన్స్ హాల్‌లో సార్వత్రిక ఎన్నికలు -2024లో అన్నమయ్య జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేసిన అభ్యర్థులకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, భారత ఎన్నికల సంఘం అన్నమయ్య కేటాయించిన ఎన్నికల పరిశీలకులు రవీందర్ కుమార్ (ఐఆర్ఎస్), ఎస్ జి.మూన్, (ఐఆర్ఎస్), వైభవ్ శుక్ల (ఐఎఎస్) లతో కలిసి తుది వ్యయ రిజిస్టర్ల రీకన్సిలేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లా వ్యయ పరిశీలన కమిటీ ఇచ్చిన ఆదేశాలపై ఏ అభ్యర్థి కైనా ఆదేశాలకు భిన్నమైన అభిప్రాయం ఉంటే సంబంధిత పత్రాలను సమర్పించి వ్యయ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో జిల్లా వ్యయ పరిశీలన కమిటీకి సమర్పించాలన్నారు. అభ్యర్థుల తుది వ్యయ నివేదికలను జిల్లా ఎన్నికల అధికారి భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. జెసి మాట్లాడుతూ జిల్లాలో పోటీ చేసిన అభ్యర్థుల తుది వ్యయ రిజిస్టర్‌లను పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని, ఎవరైనా అభ్యర్థి తమ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో సమర్పించకపోతే ఈ రీకన్సిలేషన్ సమావేశాన్ని ఉపయోగించుకొని రిజిస్టర్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లా వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో పోటీ చేసిన అభ్యర్థులలో చాలావరకు వారి తుది వ్యయ రిజిస్టర్‌లను పూర్తిస్థాయిలో సమర్పించారని, కొంతమంది వారి రిజిస్టర్లను సమర్పించడానికి కొంత సమయం అడిగారని, నిర్ణీత సమయంలో రిజిస్టర్లను సమర్పించాలని అభ్యర్థులకు సూచించినట్లుగా తెలిపారు. సమావేశంలో సార్వత్రిక ఎన్నికలలో పాల్గొన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

పేదల సంక్షేమమే టిడిపి లక్ష్యం: 'నల్లారి'


పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నల్లాకి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

పేద ప్రజల సంక్షేమమే టిడిపి ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం కలికిరి పట్టణంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ కార్యక్రమాన్ని ప్రారంభించి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు.కార్యక్రమంలో నల్లారి చంద్రా రెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు నిజా ముద్దీన్ ఉపాధ్యక్షుడు రెడ్డి, రెడ్డివారియోగేష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.**బి.కొత్తకోట** :టిడిపి తంబళ్లపల్లి నియోజ కవర్గం టిడిపి ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో ముందుగా పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో కేక్ కట్ చేసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన రూ.4 వేలుకు అదనంగా మరో రూ.3 వేలు కలిపి లబ్ధిదారులకు మొత్తం రూ.7 వేలను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బి.కొత్తకోట నగర పంచా యతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్, లోకేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకటం^మణ, సీడ్ మల్లికార్జున నాయుడు, మస్తాన్ పాల్గొన్నారు.



డయేరియా ప్రచార పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

డయేరియా నివారణకు పటిష్టమైన చర్యలు

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో డయేరియా నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ - 2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు ఈనెల 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా డయేరియా నివారణ పై ప్రజలలో విస్త ృత అవగాహన కల్పించాలన్నారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల బిడ్డ ఉన్న తల్లులకు డయేరియా నివారణ చర్యలను, ఒఆర్ఎస్ ద్రావణం తయారు చేయు విధానం, చేతి శుభ్రత గూర్చి వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీ, విద్యాశాఖ అధికారులు స్టాప్ డయేరియా క్యాంపైన్‌ను విజయవంతం చేయడంలో భాగస్వామ్యం వహించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం స్టాప్ డయేరియా 2024 క్యాంపెయిన్‌కు సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ రావు, డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, డిఐఒ డాక్టర్ ఉషశ్రీ, డిపిఎమ్ఒ ఎం.రియాజ్ బేగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి జిల్లా మార్కెటింగ్ అధికారిగా టి.త్యాగరాజు

ప్రజాశక్తి - రాయచోటి : జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పర్సన్-ఇన్‌ఛార్జిగా జిల్లా మార్కెటింగ్ అధికారి టి. త్యాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యులను ప్రభుత్వం రద్దు చేస్తూ జూన్ 28న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గతంలో జిల్లాలోని రైల్వేకోడూరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, పీలేరు, అంగళ్లు వ్యవసాయ మార్కెట్ కమిటీల కాలపరిమితి ముగిసిందని, మదనపల్లె, రాజంపేట, వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు వ్యక్తిగత కారణాలతో ఇటీవల రాజీనామా చేశారని పేర్కొన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం అన్నమయ్య జిల్లా నందలి రైల్వే కోడూరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, పీలేరు, అంగళ్ళు, మదనపల్లి, రాజంపేట, వాల్మీకిపురం 8 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పర్సన్ ఇన్‌ఛార్జిగా జిల్లా మార్కెటింగ్ అధికారిగా తనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించానని త్యాగరాజు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ కమిటీల లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు.

5న ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి -మదనపల్లె అర్బన్ : ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఈనెల 5న నిర్వహించనున్నట్లు సత్స ంగ్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ హెడ్ పవన్ మాట్లాడుతూ సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నక్కలదిన్నె సమీపంలోని శ్వాస్థ్య హాస్పిటల్‌లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. బిరంలో హాజరయ్యే వారికి నిపుణులైన వైద్యులచే ఉచిత ఇసిజి స్కాన్ చేసి గుండె పనితీరు గూర్చి తెలియజేస్తారని తెలిపారు.. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నారాయణ హృదయాలయ, బెంగుళూరు, కోలారులలో ఉచిత ఆపరేషన్లు చేస్తున్నట్లు చెప్పారు. వైద్య శిబిరంలో పాల్గొనేవారు కచ్చితంగా తమ ఆధార్ కార్డు తీసుకొని ఉచిత సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.


డాక్టర్స్ డే స్పెషల్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్ఆర్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ, ప్రజాశక్తి సిబ్బంది

ప్రజా సమస్యలను ప్రత్యేకశ్రద్ధతో పరిష్కరించాలి

- కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ అన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా అయనతో పాటు జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ రావు, ఎస్‌డిసి రామసుబ్బయ్య ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే అర్జీలకు నిర్ణీత కాల పరిమితిలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని, జవాబుదారీతనంతో సమస్యలపై సకాలంలో తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండల, డివిజన్ స్థాయిలలో స్థానిక సమస్యలపై అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి పరిష్కరిస్తే అర్జీదారులు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం ఉండదని ఈ విషయాన్ని ద ృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలని అన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఎ దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించాలని కోరారు.


ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్

విభిన్న ప్రతిభావంతులకు చేయూతను అందిద్దాం



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

విభిన్న ప్రతిభావంతులకు చేయూత నందించాలని, వారిని ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి తెలిపారు. సోమవారం బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్ధన్ ఆధ్వర్యంలో 6 నుండి 18 సంవత్సరాలలోపు విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఉచిత పరికరాల పంపిణీ కోసం నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి, సుండుపల్లె, వీరబల్లి, రామాపురం, సంబేపల్లి ,చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె మండలాలలోని దాదాపుగా వందమంది పైగా విభిన్న ప్రతి భావంతుల పిల్లలకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారని చెప్పారు. నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకున్న ప్రతి పిల్లవానికి అవసరమయ్యే వీల్ చైర్, సిపి చైర్, ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు, రోలేటర్స్ ఇతరంతర పరికరాలను ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి మండలంలోనూ విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు ప్రత్యేక విద్యను అందించేందుకు భవిత కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాలలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఫిజియో థెరపిస్టుతోపాటు పిల్లలకు అన్ని సౌకర్యాలు ఉంటాయని వివరించారు. కావున పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించాలని వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. నిర్ధారణ శిబిరంలో ఇఎన్‌టి వైద్యులు ఎ.ఆర్. నరసింహారావు, ఆర్థో వైద్యులు రాజ అహ్మద్, ఆడియాలజిస్ట్ త్రిలోక్య, జనరల్ వైద్యులు రామ రాజు, ఫిజియోథెరపిస్ట్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

అవగాహనతోనే అతిసార నియంత్రణ

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

ఆశా కార్యకర్త స్థాయి నుండి ఆరోగ్య సిబ్బంది అందరూ తప్పనిసరిగా అతిసార నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో కృషి చేయాలని జిల్లెలమంద, గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రల వైద్యా అధికారులు, డాక్టర్. వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ రేష్మ పేర్కొన్నారు. గస్టు 31వ తేదీ వరకు నిర్వహించనున్న 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్' కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిసారా నియంత్రణలో అవగాహన చాలా కీలక పాత్ర పోషిస్తుందని, సిబ్బంది అందరూ గ్రామస్థాయిలో ప్రతిరోజు ఆరోగ్య విద్య సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు, వృద్ధులు అతిసార బారిన పడితే, సకాలంలో వారికి చికిత్స అందక పోతే ప్రాణాపాయం కలిగే అవకాశం ఉందని అన్నారు. సురక్షితమైన తాగునీటిని ఉపయోగించడం, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవటం, శాస్త్రీయ మరుగుదొడ్ల వాడకం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. శిశువులకు మొదటి ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే తాగించడం, అను బంధ ఆహారం అందజేయటం, రోటా వైరస్, తట్టుకు టీకాలు వేసుకోవడం, ఒఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేసుకునే విధానాన్ని గ్రామస్తులకు నేర్పించాలన్నారు. జిల్లేళ్ళమంద, నూతనకాల్వ, మారెళ్ళ గ్రామాలలో వైద్యురాలు డాక్టర్ సాయి శీరిష ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ పురుషోత్తం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కె.వి.పల్లెలో 104 వాహన సిబ్బంది ఆరోగ్య విద్య బోధించారు. వంకవడ్డె పల్లె గ్రామంలో ఆరోగ్య కార్యకర్త రహీనాబేగం అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సులు రమాదేవి, లలిత, సూపర్వైజర్ రుక్మిణి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** డయేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు వైద్య చికిత్సలు చేసుకోవాలని కోసువారిపలెల పిహెచ్‌సి వైద్యాధికారిఆఫీసర్ డాక్టర్ అనుపమ తెలిపారు. సోమవారం వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ చేశారు. డయేరియా వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలు తెలిపారు. డయేరియా బారిన పడిన వెంటనే ప్రభుత్వ ఆసుప త్రులలో వైద్య చికిత్సలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ముని కుమార్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. **కలకడ :** డయారియా అవగాహన అవసరమని ఎర్రకోటపల్లి వైద్యా ధికారి రవి కిషోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ఆధ్వర్యంలో మండల డెవలప్మెంట్ ఆఫీసర్ అధ్యక్షతన స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సున్నా నుంచి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ డయేరియా వస్తుందని, పిల్లల తల్లిద ంద్రులు, ఆశ, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.



ఆర్‌డిఒకు వినతి పత్రం సమర్పిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర అన్నారు. ప్రయివేట్ పాఠశాలల దోపిడీని నిరసిస్తూ సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఆర్‌డిఒ మోహన్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వర మాట్లాడుతూ మండలంలోని ఏ ఒక్క ప్రయివేట్ పాఠశాల కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని, కొన్ని పాఠశాలల్లో కనీస వసతులు కరువయ్యాయని తెలిపారు. ఈ అంశాలపై అనేకమార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని, ఏ ఒక్క పాఠశాలలోనూ తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవని అన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లోనూ, మండల విద్యాశాఖ అధికారుల్లోనూ మార్పు రాకపోతే భవిష్యత్తులో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ప్రయివేట్ పాఠశాలలు, మండల విద్యాశాఖ అధికారులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు మండల కమిటీ సభ్యులు నాని, పవన్, చక్రవర్తి, సింహాచలం, ఉపేంద్ర, లోకేష్ పాల్గొన్నారు.

ధీర్ఘకాలిక పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

దీరెకాలిక పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. సోమవారం మదనపల్లె స్థానిక సంతగేటు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుధ్య డైలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ 2020 కరోనా సమయంలో పని చేసిన డైలీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరుతూ నాలుగేళ్లుగా పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. ఫలితంగా డైలీ వేజెస్ కార్మికులకు వేతనాలు పడ్డాయని, సుధీర్ఘ పోరాటల ఫలితంగానే కార్మికులకు న్యాయం జరిగిందని ఏర్కొన్నారు. కార్మిక సమస్యలు పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. మున్సిపాలిటీలలో పారిశుధ్య పనులు చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయడంలో పాలక ప్రభుత్వాలు అలసత్వం వహిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని, తక్షణమే వారిని పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మస్తాన్, యూనియన్ కార్యదర్శి నాగరాజు, పృథ్వి రాజ్, డైలీ వేజెస్ కార్మికులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

వాటర్ ప్లాంట్‌కు తాళం వేశారని ఫిర్యాదు

ప్రజాశక్తి-కలికిరి

ప్రభుత్వ నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ కు ఎంపిటిసి బోగీస్ తాళం వేశారని కలికిరి మేజర్ పంచాయతీ చక్రవాం ధ్వపల్లికి చెందిన రాజా చంద్ర ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎంపిడిఒ రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. సోమవారం రామ కృష్ణకు అర్జీ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ఓట్లు వేయలేదని నెపంతో వాటర్ ప్లాంట్ కు తాళం వేశారని చెప్పారు. ఎంపీ నిధులతో నిర్మించిన ప్రభుత్వ వాటర్ ప్లాంట్‌కు తాళం వేసే హక్కు ఎవరిచ్చారని, ఉన్నతా ధికారులు పరిశీలించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎంపి డిఒ మాట్లాడుతూ సమస్యను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

5 నుంచి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ, అరవపల్లిలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 5 నుంచి మూడు మండలాల క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ పంచ గ్రీష్మంతిరెడ్డి పేర్కొన్నారు. దివంగత తుంబి యానాదయ్య, సరోజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుంబి నందాయాదవ్ ఆధ్వర్యంలో నందలూరు ప్రీమియర్ లీగ్ 9వ సీజన్ నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల స్థాయిలో హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 5 నుంచి జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల టీంలు రూ.1300లు తమ ఎంట్రీ ఫీజును చెల్లించి 3వ తేదీ లోపు జట్టు వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన వారికి మొదటి బహుమతి కింద రూ.40వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.25వేలు అందిస్తారని చెప్పారు.ఆసక్తి గల టీంలు 9000527227 నంబర్ను సంప్రదించాలని కోరారు.



ఎంపిడిఒకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

కొత్త చట్టాలపై అవగాహన :సిఐ

ప్రజాశక్తి-కలికిరి

కొత్త చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కలికిరి సిఐ ఆర్.మోహన్ తెలిపారు. 2024వ సంవత్సరం, జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలపై సిఐ, ఎస్ఐ కె.దేవేంద్రకుమార్ పట్టణంలోని యల్లమ్మ గుడి వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐపిసిచట్టం – భారతీయ న్యాయ సన్హిత గాను, సిఆర్‌పిసి చట్టం-భారతీయ నాగరిక సురక్ష సన్హిత గాను, ఐఇఎ చట్టం – భారతీయ సాక్ష్య అధినియం చట్టం గాను మార్పుచేసి తప్పు చేసిన వారికి కఠినమైన శిక్షలు పడేవిధంగా తయారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ కిరణ్

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రం తంబళ్లపల్లిలోని మనోజ్ క్లినిక్ డాక్టర్ రామాంజులు ఆధ్వర్యంలో మదనపల్లిలోని శ్రీ వెంకటేశ్వర హార్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో విశేష స్పందన లభించిందని వైద్యులు తెలిపారు. హార్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ కిరణ్ సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. గుండెకు సంబంధించిన జబ్బులపై పూర్తి అవగాహన కల్పించారు.

రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - చాపాడు

ఉపాధి హామీ కూలీలకు వంద రోజుల పని, రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచించారు. మండల పరిధిలోని ఉపాధి హామీ చట్టం ఫీల్డ్ అసిస్టెంట్లు సోమవారం ఎమ్మెల్యేను కలిశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యేను సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మనోహర్‌రెడ్డి, శివశంకర్ రెడ్డి, జయరాజు, శ్రీనివాసులరెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, పుల్లయ్య, సుబ్బారెడ్డి, జివి సుబ్బయ్య పాల్గొన్నారు.

జగన్, రాచమల్లు పాపాలే మాకు పట్టం కట్టాయి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన పాపాలకు రాష్ట్ర ప్రజలు మంచి తీర్పునిచ్చి టిడిపికి పట్టం కట్టారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు 6 నెలల నుంచి ఏడాది వరకు అధికార ప్రభుత్వాన్ని, యంత్రాంగాన్ని ప్రశ్నించాలని చెప్పారన్నారు. నెల దాటక ముందే అధికారం కోల్పోయిన రాచమల్లు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. బాబు పరిపాలన మీద ప్రజలకు నమ్మకం ఉందన్నారు. అందుకే ఎన్నడూలేని మెజారిటీ ఇచ్చారన్నారు. వాలంటీర్ల కడుపు కొట్టింది మీరేనని. వారిని కార్యకర్తలుగా మార్చుకున్నారన్నారు. ప్రొద్దుటూరులో వివిధ రకాల పెన్షన్‌దారులకు రూ.23 కోట్ల 12 వేల లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. వైసిపి నాయకులు కొద్దిరోజులు ఓపికతో ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపరిపాలన ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కామిశెట్టి బాబు, మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ పుల్లయ్య పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండేలా చూడాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండేలా చూడాలని మండల వైద్యాధికారులు నాగేశ్వర నాయక్, సుబ్బారావు కోరారు. కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్య ప్రవేశ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచాలన్నారు. ఇందుకు తల్లిదండ్రుల సహకారం తీసుకుని డ్రాప్ అవుట్స్ తగ్గించాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగుల సహకారం తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు నాగ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండుగలా పింఛన్ల పంపిణీ



రాయచోటి: వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న రాహుల్ రెడ్డి , కమిషనర్‌రాసుబాబు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-మండి పల్లి రాహుల్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

పేదలకు సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని టిడిపి నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా శాఖ క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు కొత్తపల్లి, ఎస్ఎన్ కాలనీలలో ఇంటింటికి చేరుకొని వృద్ధులకు రాహుల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో చెప్పిన విధంగా తెలుగుదేశం ప్రభుత్వం రాగానే జూన్, జూలై రెండు నెలలకు గాను రూ. 7 వేలు అందజేయడం హర్షణీయమన్నారు. సిఎం చంద్రబాబు ఇచ్చినమాటలను నిలపుకున్నారన్నారు. కార్యక్రమంలో మిట్ట సంజీవరెడ్డి, బేపారి జాఫర్‌ఖాన్, ముస్తక్, పిఎపి దేవ, చిన్న సోదరులు, నాయకులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-పుల్లంపేట : పెంచిన పింఛన్ల పెంపునకు హర్షిస్తూ మండల పరిధిలోని విభిన్న ప్రతిభావంతుల సహాయక సంఘం అధ్యక్షుడు మల్లు సుబ్బన్నసారెడ్డి ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. వృద్ధులకు, వితంతువులకు విభిన్న ప్రతిభావంతులకు ఎన్నికల సమయంలో పింఛన్ పెంపు హామీ ఇచ్చి మాట నిలుపుకున్నారని అన్నారు. పింఛన్ పెంపునకు సహకరించిన డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, సంఘం ఉపాధ్యక్షులు వాహీద్, సభ్యులు జ్యోతీశ్వర్, ఆనంద్, నాగార్జున పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

ఓబులవారిపల్లి: పేద ప్రజల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ వీరపునేని వెంకటయ్య నాయుడు అన్నారు. సోమవారం బోటిమీదిపల్లి పంచాయితీ పరిధిలోని ఎన్‌టిఆర్ పింఛన్ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నికల హామీల్లో భాగంగా పెంచిన పింఛన్ వెయ్యి రూపాయలను ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు రూ.7 వేలు అందించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీని నెరవేర్చాం : 'ముక్కా'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు పింఛన్‌దారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలిసి ఓబులవారిపల్లి మండలం, చిన్న ఓరంపాడు,మంగంపేట పంచాయతీలలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పెనగలూరు మండలం ముద్రపల్లి, కాకర్లపల్లి, వడ్డిపల్లి,అనంతపల్లి పంచాయతీలలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ముక్కా సాయివికాస్‌రెడ్డి రాజగుంట, చింతలచెలిక గ్రామాలలో పింఛన్లు పంపిణీ చేశారు.అనంతరం చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కూటమి ముఖ్యనాయకులు గునిపాటి చెన్నారాయుడు, కల్లా చలపతి, చంద్రమోహన్, గల్లా శ్రీధర్, పి.రామ సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట నిలుపుకున్నాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లి : ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒక్కరోజే 42 సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొని పింఛన్‌నుఎ పంపిణీ చేశారు. ఆర్‌డిఒ హరిప్రసాద్, తహశీల్దార్ రమాదేవి, కమిషనర్ ప్రమీల, ఎంపిడిఒ భానుప్రసాద్‌లతో కలిసి పింఛ అందజేశారు. మదనపల్లి పట్టణం, రూరల్,నిమ్మనపల్లి, రామసముద్రం మండలాలలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొని పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదేళ్ల విద్యాసాగర్, కౌన్సిలర్ నాగార్జునబాబు(గాంధీ) పాల్గొన్నారు.

తోట అశోక్ ఆధ్వర్యంలో : రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేశాడని మండల టిడిపి యువ నాయకుడు తోట అశోక్ అన్నారు. కురబలకోట మండలం లోని అంగల్లు నందు అధికారులతో కలిసి పెన్షన్ లబ్ధిదారులతో కలసి ఏడు వేల రూపాయలను అందించారు. **రామసముద్రం :** రామసముద్రం పట్టణంలో ఎన్‌టిఆర్ పింఛన్ భరోసా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చఅర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.4వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలోని వెయ్యి రూపాయలతో కలిపి రూ.7వేలు అందించారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు నారాయణరెడ్డి, కృష్ణంరాజు, చిన్నా స్వామి, సీను గౌడ్, చోక్కాండ్లపల్లి పెద్దిరెడ్డి, బోయ వీధి రమణ, వెంకటరమణ రెడ్డి, రమేష్, జావిద్ పాల్గొన్నారు. **రామాపురం :** వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు పింఛన్లు పండగానే మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లె, సరస్వతిపల్లి, శుద్ధమల్ల గ్రామాలలో ఉదయం 6 గంటల నుంచి పింఛన్ దారులకు దారులకు రూ.7వేలు పింఛన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నల్లగుట్టపల్లి మాజీ ఎంపిటిసి రవి కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి ఉపాధ్యక్షుడు గడికోట విజయ బాస్కర్‌రెడ్డి , సరస్వతిపల్లె సర్పంచ్ మునీర్‌బాషా పాల్గొన్నారు. **చిన్నమండెం:** ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి సతీ మణి హరితమ్మ దేవగుడి పల్లి గ్రామంలో ప్రారంభించారు. ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. **పెద్దమండ్యం :** మండిపల్లి వెలిగల్లు, బండమీదపల్లి, సిద్దవరం పంచాయతీలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పింఛన్లను పంపిణీ చేశారు.సిఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకొని అభాగ్యులకు న్యాయం చేశారని అన్నారు. పారదర్శకంగా పింఛన్ల పంపిణీ కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో సువర్ణ పాలన మొదలైందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు సీడ్ మల్లికార్జున, శంకర్ రెడ్డి, టీడీపీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, చల్లపల్లి వేణుగోపాల్ రెడ్డి, బుసిరెడ్డి నాగేశ్వర రెడ్డి, కాలేషా, సిద్దవరం ప్రసాద్, గంగాధర్, మహేష్, పవన కుమార్ యాదవ్, రజిని, మైసూర్ శ్రీనివాసులు, రఘురామ్ రెడ్డి, గొల్ల సుధాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైల్వేకోడూరు : మహిళకు పింఛన్ అందిస్తున్న రూపానందరెడ్డి



మదనపల్లి: మహిళకు పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విభిన్న ప్రతిభావంతులు

వైద్యుల సేవలు అమూల్యమైనవి



మదనపల్లి : కేక్ కట్ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

ప్రజాశక్తి-బి.కొత్తకోట : సమాజంలో వైద్యుల సేవలు ఎంతో అమూల్యమైనవని పలువురు ప్రముఖులు కితాబునిచ్చారు. డాక్టర్స్ డేని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని కోటవీధిలో ఉన్న డాక్టర్ రమేష్, ఇతర వైద్యులకు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రోగులు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారికి వైద్యం అందించడానికి 24 గంటలు అందుబాటులో ఉంటున్నారన్నారు. తమ సొంత కుటుంబాలకి దూరంగా ఉంటూ వైద్య సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్న వారి గొప్పతనానికి జోహార్లు అని కొనియాడారు. కార్యక్రమంలో రంగారెడ్డి, ముకుంద, రాము పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

రాజంపేట అర్బన్ : భగవంతుడు ప్రాణం పోస్తే వైద్యుడు ఆరోగ్యాన్ని కాపాడి పునర్జన్మనిస్తాడని, కాబట్టి వైద్యుడు భగవంతుడితో సమానమని లయన్స్ క్లబ్ ప్రతినిధి పోతుగుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని రాజంపేట మెడికల్ అసోసియేషన్ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ అబూబకర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.సి రాయ్ చేసిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. వైద్యులపై గురుతర బాధ్యత ఉందని, రోగులకు సరైన సమయంలో సరైన వైద్యం అందించి సేవా భావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంగరాజు నరసింహరాజు, కార్యదర్శి సంతోష్, కోశాధికారి కె.ఎస్ నరసింహ, సంస్థ ప్రతినిధులు డాక్టర్ సుధాకర్, పిడికిటి నాగేశ్వరరావు, పెనిగలపాటి చంద్ర, టి. లక్ష్మీనారాయణ, షేక్ అబ్దుల్లా, ఎ. వెంకటసుబ్బయ్య, డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ బాలరాజు, నాజర్, రామచంద్ర రాజుపాల్గొన్నారు .**నందలూరు :** వైద్య వృత్తి ఎంతో గొప్పదని నందలూరు మం డల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, నాగి రెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్స్‌డే సందర్భంగా నందలూరు ప్రభుత్వ వైద్యాధికారి శరత్‌కమల్‌ను శాలువా పూల మాలవేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎంతో గౌరవం ఇస్తూ మంచిగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శరత్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో సయ్యద్ అమీర్, గోపినేని హిమగిరినాథ్ యాదవ్, చామంచి పెంచలయ్య, నాగేంద్ర, దండు నాగేశ్వరరావు, షేక్ మౌల, తుమ్మది శివకుమార్, వైద్య సిబ్బంది లక్ష్మయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

డాక్టర్ బిసి రాయ్ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : డాక్టర్ వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తి డాక్టర్ బిదన్ చందన్ రాయ్ అని మదనపల్లె సర్వజన బోధన ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్.రాజు తెలిపారు. సోమవారం స్థానిక సర్వజన బోధన ఆసుపత్రిలో డాక్టర్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అన్ని సేవా నిరతుల్లో కన్నా డాక్టర్ సేవ ప్రత్యేకమైందన్నారు. వ్యక్తి మరణం అంచుల వరకు వెళ్లినా ఆ మనిషి ప్రాణాలు కాపాడగలిగేది ఒక్క డాక్టరేనని గుర్తు చేశారు. కార్యక్రమంలోసర్వజన బోదనాస్పత్రి మెడికల్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బాబు, అన్నిశాఖల హెచ్‌ఒడిలు, ప్రొఫెసర్లు, ఆర్ఎంఒ ప్రసాద్ రాజు, డాక్టర్స్ పాల్గొన్నారు.

వైద్యవృత్తి వెలకట్టలేనిది

మదనపల్లె అర్బన్ : వైద్య వృత్తి వెలకట్టలేనదని సిపిఎం అన్న మయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా జిల్లాలోని వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఆశాలు తదితర వైద్య రంగంలో సేవ లు అందిస్తున్న వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.పేదలకు ఉచిత వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, పెరిగిపోతున్న మందుల ధరల ను అరికట్టాలన్నారు.



రాజంపేట: వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

సమయపాలన పాటించాలి :'సుగవాసి'

ప్రజాశక్తి-వీరబల్లి : అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. సోమవారం అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. నూతన భవన నిర్మాణాన్ని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, సురేంద్ర రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, సానిపాయి సర్పంచ్ నీతి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎఒ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి- కలకడ: మదనపల్లి ఎడిఎ శివశంకర ఆధ్వర్యంలో కలకడ వ్యవసాయ అధికారి కార్యాలయం తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రమైన కలకడ ఎఒ కార్యాల యంలో ఉన్న రికార్డులు సిబ్బంది హాజరు తనిఖీలు నిర్వహించడం తెలిపారు. వేరుశనగ విత్తనాల పంపిణీలో ఇలాంటి అవకతవకలకు చోటు ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. రైతులకు సంబంధించిన పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డు తీసుకుని బిల్‌బుక్‌లో నమోదు చేసుకొని పంపిణీ చేయాలని సూచించారు. మండలంలోని ఎరువుల విక్రయాల దుకాణాలను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం రైతులకు పంపిణీ చేసిన విత్తనాల రికార్డులను రిజిస్టర్లను పరిశీలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఒ లావణ్య, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.



ఎఒ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న శివశంకర్

సంక్షేమం, అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధే సిఎం చంద్రబాబు ధ్యేయమని టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బియన్ రెడ్డి నివాసంలో సోమవారం వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంతో ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు. 2024లో ఎన్‌డిఎ కూటమి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు వెయ్యి చొప్పున నెలకు రూ.4000 ప్రకారం మొత్తం రూ.7000 సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారన్నారు. సుపరిపాలన అందిస్తూ రాష్ట్రంలో సంపద సృష్టించడమే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో పేదవారు, అన్ని వర్గాల ప్రజలు పెరిగిన ధరలకు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ముఖ్యంగా పులివెందులలో సుందరీకరణ తప్ప, ఇక్కడ ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. తాము మంచి చేసి పులివెందుల ప్రజల మన్ననలు పొందుతామని తెలిపారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండ వని వారు పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలోనే 2024 ఎన్నికల్లో 175 సీట్లకు 164 కూటమి సాధించడంతో జగన్‌కు మతి భ్రమించిపోయిందన్నారు. ఇవిఎంలపై విమర్శ చేస్తున్నారని తెలిపారు. పులివెందుల అభివద్ధికి సంబంధించి సిఎంతో మాట్లాడి ముందుకు తీసుకు వెళ్తామన్నారు. ముందుగా పట్టణంలోని జెండా మాన్ వీధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.రాష్ట్రంలో ఇక సుపరిపాలన ప్రారంభమైందని అన్నారు. కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథి రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు వెంకట్రా మిరెడ్డి, మాబాషా, నల్లగారి భాస్కర్‌రెడ్డి, హక్కులుగారి విజయ్ కుమార్‌రెడ్డి, వేముల మండలం మైసూరా రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, పటాల శీను, రహంతుల్లా, జనసేన నాయకులు ఆలూరు ముని, జగదీష్ బాబు పాల్గొన్నారు.

ఇకెవైసికి నిర్దిష్టమైన గడువు లేదు

ప్రజాశక్తి - చాపాడు : మండల కేంద్రమైన చాపాడు దిలీప్ ఇండియన్ గ్యాస్ ఆవరణలో సోమవారం గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీ అధినేత చాపాటి రామసుధాకర్‌రెడ్డి భద్రతా సూచనలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకెవైసికి నిర్దిష్టమైన గడువు కేంద్ర ప్రభుత్వంగానీ, ఆయిల్ కంపెనీలు, రాష్ట్ర ప్రభుత్వంగానీ ఇంతవరకు విధించలేదన్నారు. రేపోమాపో గడువు ముగుస్తుందని వినియోగదారులందరూ తమ పనులు మానుకొని రావాల్సిన అవసరం లేదన్నారు. ఇంతవరకు తమ ఏజెన్సీలో 37శాతం మంది వినియోగదారులు ఇకెవైసి నమోదు చేసుకున్నారని తెలిపారు. గ్యాస్ స్టవ్ ఎల్లప్పుడూ సిలిండర్ కన్నా ఎత్తులో ఉంచాలన్నారు. వంటగదిలోవెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.

క్షయ వ్యాధి నివారణకు టీకా

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామంలో క్షయ వ్యాధి నివారణకు టీకాలను పంపిణీ చేశారు. సోమవారం ఉదయం పెద్ద రం గాపురం సచివాలయం ఏఎన్ఎం ఎల్ .ప్రశాంతి, ఆశా వర్కర్ పద్మావతి క్షయ వ్యాధి నివారణ అవగాహన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం బిసిజి టీకాలను అక్కడున్నవారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద రంగాపురం గ్రామంలో ఎవరికి అనారోగ్య సమస్యలు ఉన్నా తమకు సమాచారమిస్తే వారి ఇళ్ల వద్దకు వెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుండ్రేవారిపల్లి క్రాస్ నుండి ఆర్టీసీ బస్సులో పీలేరుకు వస్తుండగా T32577351 నెంబరు గల పాస్‌పోర్టు దారిపోయినది. దొరికిన వారు క్రింద తెలియజేసిన అడ్రస్‌కు అందజేయగలరని విజ్ఞప్తి. తగిన పారితోషికం ఇవ్వబడును.

సెల్ నెంబర్ : 9642211111. కె.శ్రావణి, W/o శ్రవణ్ కుమార్ రెడ్డి, డోర్ నెంబర్:2-25 ఎర్రకొండక్కగారిపల్లి, మద్దిపట్ల వారి పల్లి పోస్ట్, కె.వి.పల్లి మండలం, అన్నమయ్య జిల్లా. పిన్ నెంబర్ : 517213.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం



ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ